

ఆపరేషన్

అపాయము, ఇతర జబ్బుల, తర్వాతి మీ కేశములు తప్పక రాలిపోవును. తటాలున సంభవించిన అదురుభయము, నీరసింపజేయు సర్జన్యాగులు ప్రసవముకూడ తమవంతు కేశ దీక్షమును కలిగించియే తీరును. ఒక్కొక్కపుడు కేశముల పొడవు తగ్గిపోవుట పట్టె పడుటకూడ తటస్థించును.

ఇప్పుడు మీరు 'కేశవర్ధినితో' కేశములు రాలుట ఆపుకొనగల్గినప్పుడు మీ తల చర్మమును కేశహీనమై విరూపముగా ఎందుకుంచెదరు ? జుట్టు రాలిపోవుట హానికరమైనది. మీ జబ్బురోజులలో కురులను కాపాడుకొనుటకు కేశవర్ధిని యుండగా మీరు పోనాట్టుకొన నవసరములేదు. అమితముగా వెంట్రుకలు రాలినచోటగూడ కేశవర్ధిని నష్టమును తగ్గించును. 3

కేశవర్ధిని

కురులనందముగా పెంచి బలపర్చునే డేమీకురులకు కేశవర్ధిని పాడుము

కేశవర్ధిని	అణాలు	0-12-0
కేశవర్ధిని పెంపు	,,	0-12-0
కేశవర్ధిని క్రీం	రూ.	1-0-0

ప్యాకింగు పోస్టేజి అధికము.
వర్తకులందరివద్దను దొరుకును లేక

సౌత్ యిండియా కెమికల్స్,
158, తిరువెంకటస్వామి రోడ్డు,
ఆర్. యస్. పురము — కోయంబత్తూరు.

గమనిక :— దీనినిపోలిన యితర యిమిటేషన్ నూనెలకొని మోసపోవద్దు మీరు కొనుటకుముందు, దానిమీద, "కేశవర్ధిని" మరియు "సౌత్ యిండియా కెమికల్స్" అను పేర్లనుచూచి తీసికొనుడు

మేము రు. 1,000 సవాలుచేస్తాము

ఒక అద్భుత సృష్టి

WE CHALLENGE Rs 1,000
A WONDERFUL INVENTION

MAGIC RING

మా ఉంగరం మాజిక్, మెస్మరిజం వగైరా సహాయంతో భయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవా రెవరైనాసరే ఆతను తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరే, చేలికి చిక్కునిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమంతుడు. ఈ ఉంగరం పెట్టుకున్న మనిషికి పురుషుడైనా, స్త్రీకయినా ఇంకోమనిషి (మగవారైనా, ఆడదైనా) సంపూర్ణంగా లోబడి ఉంటుంది. ఆ రెండోమనిషి ఎంత కఠినహృదయం కలవాడయినా, ఎంత గర్వం కలిగియున్నా, తనను మిక్కిలి విధేయతగా ఉండును. అసలు తను లేరపోతే ఆమనిషి భరించలేని బాధపడేట్లుంటుంది. మీరు ప్రేమవిషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలోనూ జయంపొందుతారు. కావలసినంత డబ్బు సంపాదిస్తారు ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాట ఉపయోగించి దీని అద్భుతఫలితాలు తొలిరాత్రే రుచిపెట్టుంది. బరీదు రు. 1-15-0, 3 రు 5 లు. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అధికం. 12 ధర రు. 18 మాత్రమే. 2 (2-102)

పనిచేయలేదని ఋజువైతే బరీదు వాపసుచేస్తాం.

MOHANI BHANDAR (REGD.), (A.P.M.)
P. B. 233, LAHORE.

DEAFNESS

Partial or total—complicated with head noises and other troubles—how long and what causes, cured radically and permanently in four weeks by our safe, sure, world wide reputed and tested Herbal home-treatment, Guaranteed cent percent success. Particulars on request.
KAMALA WORKS (A.P.) Panchpota, Bengal.

మహిళా మిత్రురాలు లేహ్యం

మేహం, నిద్రాల్పత, కుక్షిపక్షము, అతిమూత్రము మొదలగు బీర్యక్షయస్థితిని, బలమును కలిగించును. 20 తూ. డబ్బి రు 2. పాలసుగంధి లేహ్యం: సవాసేహం కేశగొవ్వలు సేహపాదులు మొ॥ రామబాణం డబ్బి రు 2. 300 కొవధములుగల కాయిదాలు ఉచితం. పోస్టేజి ప్రత్యేకం

పి. వి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

ఉచితము

1945 డయరీ క్యాలెండరు

మా పెట్రో న్యూ గోల్డు ఆభరణాలను ప్రజలలో వ్యాప్తిపరచుటకుగాను, 1945 సం॥ రము డయరీ క్యాలెండరు ఉచితంగా యివ్వటానికి నిశ్చయించినాము. ఆభరణాల శాంపిల్సుకు, డయరీ క్యాలెండర్లకు కేటే వ్రాయండు.

NEW GOLD SUPPLY CO.
Halka No 22 (A. P.) Amritsar (Pb.)

గుణపాఠం

'రావు'

కోదండం ఆలైబ్రరీకి కొత్త లైబ్రేరియను. ఇదివరకున్న కూర్మారావు రిటైరైనాడు. కూర్మారావుకాలంలో లైబ్రరీ నానారసాభాసగానూ వుండేది. కోదండం చాలా స్ట్రిక్టు! అతను రీడింగురూములో కూచుని పని మానుకుంటూనే 'ఏయ్! గోపీ! ఆపుస్తకం యిలాతే' అన్నాడు, గోపీచందును చూసినద్దిస్తూ.

చుంకలో పుస్తకం పెట్టుకుని ద్వారం వేపు వెళుతున్న గోపీ, వెనక్కి వెళ్లకుండా అక్కడే నిలబడ్డాడు, లైబ్రేరియన్ని లక్ష్యం చెయ్యదలచనట్లుగా. 'వస్తేనాళ్లే' అనే అభిప్రాయంతోమాత్రం చూశాడు.

'ఆపుస్తకం యిలా తేవేం?'

గోపి నిర్లక్ష్యంగా పుస్తకాన్ని టేబిలు మీద పడేశాడు.

'రిఫరెన్సులైబ్రరీపుస్తకాల్ని యిక్కడ్నుంచి తీసికెళ్లకూడదని నీకు తెలుసు కదూ?' అన్నాడు కోదండం.

'ఇందులోంచి కొన్ని పంక్తులు ఎత్తి వ్రాసికోవాలి. ఐదునిమిషాల్లో తెచ్చేస్తాని'-

'ఈగదిలో కూచుని నీయిష్టంవచ్చినంత సేపు యిష్టంవచ్చినన్ని పేజీలు రాసుకో. ఎవరూ వద్దనలేదు. అలా చెయ్యడం చేతగాకపోతే పుస్తకం తీసిన చోటవుంచి వెనక్కి వెళ్లు.'

ఈమాటలు విన్న తక్కిన విద్యార్థులు తమరు చదువుతున్న పుస్తకాల్లోంచీ, మేగజీనులలోంచీ దృష్టిమరల్చి వీళ్లిద్దర్నే చూడసాగారు. గోపీకి చాలా చిన్నతనం అనిపించింది. కోపంచేత అతనిముఖం ఎర్రబడ్డాది.

'అదే సార్! నేను చెయ్యదలచినది కూడాను; మీ క్కావాలేమో అని మీ దగ్గిరికి తీసుకొచ్చానుగాని.' అని అంటూ దాన్ని మొదట తీసినచోటే వుంచ డతను. తర్వాత కోపంతో పెద్ద అడుగులు వేసుకుంటూ వరాండాలోంచి వెళిపోతూ వుంటే వొక బెంచీమీద కూచుని పెన్నులలోకి సిరా నింపుకొంటున్న చెలపతీ, అప్పారావూ గోపీని ఆపి సంగతిని తెలిసికొన్నారు; గోపీ ఏక్షునుతోకూడా వివరంగాచెప్పాడు

అప్పారావు తొందరమనిషి; పైవాళ్ల మీద పురకడానికి సిద్ధం! చెలపతి అలా కాదు. నక్కజాతివాడు. పైవాళ్లజుట్టు గుప్పెట్టి తాను తప్పుకుని ఆనందించే స్వభావం అతగాడిది.

'వాడిమాట వినబడనట్లు నటించి, పుస్తకం తోపాటు బయట పడలేకపొయ్యావా?' అన్నాడు అప్పారావు.

'వచ్చేవాడినే! కాని పదిగజాలమారథంలో ప్రిన్సిపాలు ఎదరితోనో మాట్లాడుతున్నాడు. కోదండం అరుస్తూ నావెంట బడితే?' అన్నాడు గోపి తనతెలివి వెల్లడిస్తూ.

ఆ యిందురోజే ఏదో అల్లరిజట్టులో చేరిన గోపిపేరు ప్రిన్సిపాలు నోటీసుకి వెళ్లింది. ఎలాగో అప్పుడు గోపి తప్పించుకున్నాడు. ఇప్పుడెదటబడితే తంటాకాదూ?

'కోదండం ఉన్నైతాన! మొన్న నేను ఒక పాతపేగజీనులోంచి ఒక ఎడ్వర్టైజుమెంటు కాగితాన్ని చింపేసినది మీద పడ్డాడు.

'ఈరుర్మార్గుడు మనం చెవుల్లో మార్మోదుకుంటున్నా 'సైలెన్సు!' అని అరుస్తాడు. అతనిదృష్టిలో మనం మిడిల్‌స్కూలు పిల్లలమంటే కనికిష్టం!' అన్నాడు అప్పారావు.

కోదండం లాంటి, ఆర్డర్నీ సరిగా వుంచి, లైబ్రరీని పురుదుర్గంచి తాను లైబ్రరీలో పెద్దపులిలా ఉండి, అందర్నీ హడలెత్తిస్తాడని స్టూడెంట్సుకి కోపం!

'నిన్న వాడు పూలుని చెయ్యడం ఇది రెండోసారి! వనకటికోమాట వక పుస్తకాన్ని ఒకరోజు ఆలస్యంగా యిచ్చినందుకు జేక ఫైనువేశాడు! ఫైనంటే నాకు లెక్కలే దనుకో! కాని యిద్దరు గుంటవసవలయెదట నన్ను గద్దించేడు. వాళ్లు సకపకా నవ్వారు. వాళ్లు బయటికి వచ్చాక రెండేసి మొట్టికాయలు. ప్రసాదించేదుగాని రిడివలేదు' అన్నాడు గోపి.

'.....'

'తప్పకుండా వీడిపని పట్టిస్తాను. లేకపోతే నాపేరు గోపీకాదు.'

'నీళికాదోయ్! మూకూవుంది, వాకి కోలెసన్ టేచ్ చెయ్యాలని! ఒకటిచేద్దాం. విదారునురు జెరూ జెట్టిలను పురికొల్పి, వీడిని లైబ్రరీప్రక్క చిత్తుకాగితాల డొక్కులో తోయించి దేహాంతర్ధిచేయిద్దాం! కనితీరుతుంది' అన్నాడు అప్పారావు.

'అది జరిగేపని కాదు. ప్రిన్సిపాలు, ఆవలిస్తే పేగులెక్కపెట్టే రకం! మనం చిక్కుల్లో పడతాం యిలా చేస్తే. నా అభిప్రాయం యేమిటంటే - వాడిని మనవెదటనే పూలుని చేసి, ఏడిపించి విడిచిపెట్టాలి. అలా వాడికి గుణపాఠం బోధిస్తే, దారికి వచ్చి, కుక్కిన పేనులా కూచుంటాడు' అన్నాడు గోపిందు.

'అది ఆట్టే కష్టం కాదు. నాదృష్టిలో వాడు మొదట్నుంచీ పూలే! పూలుని, పూలుగా చెయ్యడం సులభమేకదా!' అన్నాడు చెలపతి.

అప్పారావు పేనాలో సిరాపోసుకోవడం పూర్తయింది. సిరాబుడ్డికి బిరడాపెట్టి భద్రపరుస్తూ 'అయితే, మీ రేం చెయ్యతల వారు?' అన్నాడు.

'ఏనిశ్చయానికీ ఏమీ రాలేదు! అప్పారావు వాళ్లిద్దర్నీ మూలంగా తీసికొనిపోయి ఒక ప్లాను చెప్పాడు. చీకటి పడ్డాక లెంపింగుట్టి లైబ్రరీలో ప్రవేశించి, పుస్తకాల్ని చిరగటలూ, చీర్వాలూ తెప్పించి తార్లాడుతూ వెయ్యడమూ, పరిగా వున్నట్టి కనబడేటట్లు సర్దడమూ. మళ్ళీ మరు పుస్తకాలిచ్చే వేళకి లైబ్రేరియనుకి ఏప్రస్తుతమూ, అని వుండకలసిన చోట్లో వుండక, నాడు గందరగోళ్యంలూ, తాము అది చూస్తూ నవ్వుతూ ఆనందించడమూ దాని ఫలితం.

దీనికి తక్కిన యిద్దరూ సంతోషించారు. కాని చెరవేరడమనేది కష్టం! లెంపింగు లైబ్రరీకి, రీడింగురూములోంచే దారి వుంది. రెండోదారి లేదు. లైబ్రరీ యెప్పుడూ మూసే వుంటుంది, మధ్యాన్నం వక్కగంటకాలం తప్ప అంచేత సాధ్యం కాదన్నాడు గోపీ.

'తాళంచెవి కోదండం డ్రాయర్లోనే వుంటుంది. డ్రాయరుకి తాళం లేనుగదా! రీడింగురూముకి రాత్రి ఎనిమిద్దాకా తాళం వెయ్యరు.'

'అయితేనేం? రీడింగురూములో ఎప్పుడూ రెండోరో వకరు వుండనే వుంటారు'.

'ఆ భయం లేదు. ఈరాత్రి ఫోర్తుక్లాసు హాల్లో నాథంగారి లెక్చరు. అది పూర్తయేదాకా అందరూ అక్కడే వుంటారు. అంతసుందిలో మనం వళ్లకపోయినా గమనించరు. అక్కడ లెక్చరు జరుగుతున్నప్పుడు మనం నువపని కానివ్వొచ్చు' అన్నాడు చెలపతి

'అవును. అలాగే చెయ్యాలి. మనం శుద్ధరంగలిస్తే పుస్తకాల సన్నిట్టే, సులభంగా తారుమారు చెయ్యొచ్చు' అన్నాడుగోపీ.

'ఎంత తక్కువమందివుంటే అంతమంచిది. మారిద్దరూ కలిస్తే చాలు' అన్నాడు చెలపతి

"అలాక్కాదు. ప్లానంతా వేసినవాడివి నువ్వు! నీపాయంవల్లనే యిది జరగాలి" అన్నాడు అప్పారావు.

తర్వాత కొంత వాదన జరిగింది. చివరకి యిద్దరు చాలని తేల్చారు. ఆ యిద్దరూ ఎవరో కూడా తేల్చడం కష్టమయింది.

వాళ్లు ముగ్గురూ చూడు కౌనాల్ని నేల మీద నిలబెట్టి గిర్రున తిప్పారు. ఆ చూడూ కొంచెం సేపు గిరా గిర తిరిగి పడుకున్నాయి.

'నా కౌనీది తల' అన్నాడు గోపీ.

'నాకౌనీదీ తలే' అన్నాడు అప్పారావు.

'నా కౌనీది అడ్డరాలు' అన్నాడు చెలపతి. విజయగర్వం నూనిస్తూ.

'సరే నువ్వు తప్పించుకున్నావని సంతోషించొచ్చు! ఒక మాట! ఈ సంగతి బయట పడిందంటే మనకీ మనకీ బాగా జరుగుతుంది.' అన్నాడు అప్పారావు.

ఇద్దరు మిత్రులూ లైబ్రరీ హాలుదగ్గర కిటికీల్లో ఒక స్తంభంవారన నిలబడ్డారు.

'ఇక స్రారంభిద్దామా?' అన్నాడు గోపి

'ఎదు నిమిషాలాగు' అన్నాడు అప్పారావు.

కొంచేం సేపటికి ఫోర్తు క్లాసు హాల్లోకి విద్యార్థులు వెళ్తున్న అడుగుల చప్పుడు వాళ్లకి వినబడ్డాయి. తర్వాత నిశ్శబ్దం! అందరూ హాల్లోకి వెళ్లికూ చున్నారని వాళ్లు నిశ్చయించారు.

లైటు ఎంత అయిందో చూడు కోవడానికి గోపీ లైటు దగ్గరికి రాగా, కిటికీ ప్రక్కని చేరి వెట్టిన సైకిలూ, దాని లైటూ అతి నిక్కనబడ్డాయి.

'అప్పారావ్! ఇటుచూడూ! ఈలైటుని మనం తీసుకుంటే మంచిది కాదూ!! లైబ్రరీలో చీకట్లో పని చెయ్యలేము గదా! స్విచ్చివేస్తే, పెద్ద లైటు వెలుగు కిటికీల్లోంచి బయట పడకమానదు! ఇదుంటే మనకీ, మంచిది; వెలుగూ బయట పడదు' అన్నాడు అతను.

ఇద్దరు కుట్రదారులూ, ఆ లైటు ఫుట్బుకుని దగ్గరగా చేరవేసి మన్న రీడింగురూము తలుపు మెల్లిగా తెరచుకొని లోపల ప్రవేశించారు. తడువుకుంటూ వెళ్లి, కోదండం డ్రాయరు తెరచి, లైబ్రరీ తాళం చెవి తీసి, తలుపు తెరచి, లోపల నూరి, తలుపు గడియ పెట్టుకున్నారు.

'బోటు జీబులోంచి అగ్గిపెట్టె తీసి, సైకిలు లైటు వెలిగిస్తూ' రేపు పుస్తకాలచ్చే టప్పుడు చూడాలి కోదండం గాడి ముఖం' అన్నాడు గోపి సంతోషంతో.

లైటు వెలిగింది వాళ్లు మొదటి వరసలో వున్న బీర్వాల ముందర నిలబడ్డారు.

'శీఘ్రంగా తేల్చాలి. నేనోవరస తీస్తాను. నువ్వోవరసని తియ్యి! వాటిని తార్మారుగా పెట్టివేద్దాం?అన్నాడు.అప్పారావు.

లాంపు గెంతడం ప్రారంభించింది.

'దానిని ఆర్పివెయ్యి! లేకుంటే మంటలు ఎక్కువై ప్రమాదం కలగొచ్చు! మీద నెంటిలేటర్సులోంచి వెన్నెల పడుతున్నాది ఆ వెలుపు మనకి చాలు' అన్నాడు అప్పారావు. గోపీ లైటు ఆర్పి, ఒక మూల వుంచాడు. వెన్నెల వెలుగు ఉండడంచేత వాళ్లు త్వర త్వరగానే పని జరగనిచ్చారు, మర్నాడు కోదండం పడబోయే అవస్థలని తలచుకుంటూ.

అప్పారావు బాకలతో పుస్తకాలుతీస్తూ, ఎనుమతి, దినుమతులు జరిగిస్తున్నాడు. ఇంతలో పెన్నులు పడిన శబ్దం వినబడింది.

'హుష్! ఏమిటో చప్పుడు?'.

'అది ఎక్కడి నుంచని అంటావు?'

'రీడింగు రూములో! పెన్నులని నేల మీద పడేసిన చప్పుడయింది; నువ్వు వినడం లేదూ?' అన్నాడు అప్పారావు.

మరోసారి ఆ చప్పుడు వినబడింది.

'ఏకో, ఎలక అయి ఉండాలి' అన్నాడు. గోపీచంద్రు.

తర్వాత తెలుపు మీద పెన్నులు మొదలో కొట్టినట్లు చప్పుడయింది; టప టప మంటూ - ఇద్దరూ పూటికి బిగబట్టి భయముతో నిలబడి పోయారు. వాళ్ల గుండెలు నిండా వెనటలు పోశాయి.

'అది కెలపతి అంటానా?' అని గోపీ చెవిలో నోరుపెట్టి అప్పారావు అన్నాడు గోపీ తలుపు దగ్గరకి వెళ్లి, సందుల్లోంచి చూసేడు. వెనక్కి వచ్చి 'ఎలుక ఏమో అని అనుకుంటాను' అన్నాడు.

'ఎలకలు తలుపు మీద టప్ టప్ మని కొడతాయా? ఆ చప్పుడు నువ్వు బాగా విన్నావుకూడా! నువ్వు తలుపు కొంచెం ఓరగా తీసి, నిదానించి రీడింగురూముని చూడు! ఎవరన్నా అక్కడున్నట్టి సూచన కనబడితే వెదలక గడియపెట్టి రా' అన్నాడప్పారావు.

గోపీ అలాగే చేశాడు. అతని కెవ్వరూ కనపడలేదు ఇంకా తలుపుతీసి చూసేడు. కుర్చీలూ, బల్లలూ తప్ప మరేమీ కనబడలేదు. కాని, మళ్లీ టప్ టప్ మని శబ్దం! అది గది మధ్య నుంచి వస్తున్నాది. పెన్ను చివరతోగాని, పెన్నులు చివరతోగాని కొడుతున్నట్లు స్పష్టంగా అది విడ్డాది

'ఆ చప్పుడేమి టంటాను?'

గోపీకి చెయ్యాలు జ్ఞాపకం వచ్చాయి. అవి మనకి కనబడకుండా యిలాంటి, చిల్లర పనులు చేస్తూ వుంటా యని అతను చాలా సార్లు విన్నాడు. అలాంటి దేదో రీడింగు రూములో వుండాలని ఊహ రెట్టగానే అతకి ముచ్చెమటలూ పోశాయి! గజ గజ వణుకుతూ 'తొరగా రా, వెళ్లిపోవడమే మంచిది' అంటూ అప్పారావుని రెక్కపట్టుకు లాగుతూ, ఎలాగో లైబ్రరీకి తాళం వేసి, తాళం యెప్పటి లాగ వుంచి అతనితో బయటపడ్డాడు

మర్నాడు శనివారం-అయినా లయిబ్రరీ పని మామూలుగా జరుగుతుంది. పదిన్నర కల్లా మిత్రులు గుసగుసా కూసుకున్నారు

'నిన్న లెక్చరయ్యాక మిమ్మల్ని కలవడానికి వీలు లేకపోయింది. కార్యం సఫలమయిందా?' అన్నాడు చెలపతి

'మా వంతు చేశాం, నీ వంతు మిగిలింది. మేం పనిమీద కొత్తసేట వెళ్లాలి నువ్వు మరేమీ చెయ్యక్కర్లేదు కోదండం ఆందోళనకి ముందూ, వనకా, ఏం జరి 'దీ మాకు తెలియ బరచాలి. నువ్వు నీ పుస్తకం యిచ్చివేసి, క్రొత్తది అడగాలి. అప్పుడు తెలుస్తుంది' అన్నాడు అప్పారావు.

'గట్టి చిక్కేనే! నావాచీ మరమ్మత్తు కోసం కంట్రోల్స్మెంటు కరీం దగ్గరికి వెళ్లాలి గదా!' అన్నాడు చెలపతి.

'ఆ పని రేపుదాకు కోరాదూ!'

'నేను నాపుస్తకం పూర్తి చెయ్యాలే!'

'యూశావా గోపీ! వీడి వాలకం! కీడెకోదండం మీదేమో కసి వుంది. అది తీర్చుకోడానికి మనల్ని పురమాయించేడు. నాడంటే వీడికి సుడిలో! ఇప్పుడు లైబ్రరీకి వెళ్లడ మంటే భయమే!' అన్నాడు అప్పారావు చెలపతి వేపు నిదానించి చూస్తూ.

'మీ కా అనుమానం వుంటే నే ఆప్పుడు లైబ్రరీకి వెళతానా. మరో రోజు వాచీ బాగు చేయిస్తాను. మరో సారి ఆ పుస్తకం తీసుకుంటాను. నాకు వాకంటే భయం ఎంత మాత్రమూ లేదు' అని చెలపతి ధైర్యముగా అన్నాడు.

చెలపతి సమయానికే లైబ్రరీకి వెళ్లి తన పుస్తకమూ, చీటీ కౌంటరులో ఉంచాడు కోదండం ఆ పుస్తకం ఎంటరు చేసికొని, చీటీ చూసి, వెంటనే కొత్త పుస్తకం తెప్పించి యిచ్చాడు, ఆలస్యం లేకుండా.

'నెక్స్టు!' అన్నాడు కోదండం.

మరో విద్యార్థి వచ్చాడు. అతని కిన్నీ కొత్త పుస్తకం శీఘ్రంగానే యివ్వబడింది.

చెలపతి యిదంతా గమనిస్తూ, నురిత్రిప్పి, పిట్టను పోగొట్టుకున్న పిల్ల కాని వలె కష్టపడ్డాడు. పొరపాటున ఒకటి, రెండు పుస్తకాలు సరియైన చోట్లోనే పడ్డాయేమో అనుకున్నాడు. ఆ దగ్గిరే వున్న అచ్చు నోటీసుని చూస్తున్న మిషతో కొంతసేపు నిలబడి పరీక్షించాడు. ఏచిక్కూ లేకుండా అందరూ పుస్తకాలు తీసుకుంటున్నారు. 'గాడిదలు వాళ్లేమీ పనిచెయ్యక, నన్ను బాగా మతాబా కొల్చారు' అని పళ్లుకొరుక్కున్నాడు చెలపతి. అతనికి వచ్చిన పుస్తకమూ ఉపయోగం లేనిది. తననలా తన కళ్లయెదుటే మరొకడు ఎత్తుకు పోయాడు. తన వాచీ మూలపడింది. ఇవన్నీ తలచుకుని లైబ్రరీనించి వస్తూ అతను తన మిత్రుల్ని తిగినట్లు చీవాట్లు పెట్టాలని నిశ్చయించుకున్నాడు.

ప్రిన్సిపాలు జానకిరావు గదిలో కోదండం, జానకిరావూ కూర్చునివుండగా ప్యూను రామారావనే ఫోర్తుక్లాసు పిల్లవానిని గదిలో ప్రవేశపెట్టాడు.

తెన్నెందుకు పిలిచారో తెలియక రామారావు సుడిలెత్తిపోతున్నాడు. తన కెప్పుడూ ఏ చేటీలు లేవాయె.

"రాత్రి సగం టైమ్‌లో నువ్వు బయటికి వెళ్లకం నే చూశాను, ఎందుకు వెళ్లావ్?' అన్నాడు ప్రిన్సిపాలు.

"ముక్కులోంచి రక్తం పడకూ పుండడంచేత వెళ్లిపోయానండి" అన్నాడు అతను కక్కిపు మూకిస్తూ.

'కక్కిపుకి రక్తపుమరకలు ఎంతన్నా పడవచ్చు. తాతేల్నాటి మాటలు తీసిపెట్టు అన్నాడు ప్రిన్సిపాలు.

'నే నబద్ధం చెప్పలేదండి.'

'సరే కానియ్యి తరవాత!'

'తరవాత కొళాయిదగ్గి ముక్కు కడుక్కుని వరాండాలో బెంచిమీద కాస్సేపు కూచున్నానండి.'

'లెక్చరు యింకా ఐదునిమిషాలకి పూర్తి అవుతుం దనగా నువ్వు రీడింగురూములోంచి వస్తూ వుండడం నరసింహంగారు చూచారట. ఇది నజమేనా?'

'నిజమేనండి. 'రీడింగురూములో టప్ టప్‌మని శబ్దం అవుతూవుంటే అదేమిటో చూద్దామని వెళ్లానండి! తీరాచూస్తే అపెండరు అప్పలస్వామి పెంచుతూన్న తెల్ల చుక్కల నల్ల పిల్లికూన పెన్నులతోనూ, పేపర్ వైట్లతోనూ అడుకుంటూవున్నది.'

'ఇలా విను రామారావ్! నువ్వీ రోజు పుస్తకం మార్చుకోడానికంటూ లైబ్రరీకి వచ్చావు. నువ్వనుకున్నట్లుమాత్రం జరక్కపోయింది' అని బికటపునవ్వు నవ్వుతూ అన్నాడు కోదండం.

'మీరంటున్న దేమీ నాకు బోధపడడం లేదు' అన్నాడు రామారావు.

'అర్థం ఏలా బోతుందీ? కాదు—నేనే చెప్తా వివరంగా—లెక్చరు ముగిస్తూ, నాథంగారు ఒక పద్యం కోట్ చేశారు. దాని కర్తవ్యవిషయంలో తగాదా వచ్చి నేనూ, జగన్నాథంగారూ లైబ్రరీకి రిఫర్ చెయ్యడాని కొచ్చాం. పుస్తకాలన్నీ తార్మారుగా వున్నాయి. వాట్ని రాత్రి ఒంటిగంట దాకా సర్దడమే కాకుండా ఈ ఉదయం కూడా పని చెయ్యవలసివచ్చింది.'

దాంతో నాకు సంబంధం వున్నా దనే నా మీ అభిప్రాయం!'

'నన్ను పూర్తిగా చెప్పనియ్యి' అంటూ ఆ గదిలో వుంచిన సైకిలు లాంపు తెచ్చి మీద వున్న పేరుచూపుతూ 'ఇది నీ సైకిలు లాంపే కదా!' అన్నాడు కోదండం.

'ఇది లైబ్రరీలో వక మూల వుంది. నిన్న సాయంత్రం దాకా అక్కడ లేదు. రాత్రి పుస్తకాలు సర్దినప్పుడు అక్కడికి వెళ్లింది' అని పూర్తి చేశాడు.

'లాంపు నాదేగాని, అక్కడికి ఎలా వెళ్లిందో తెలియదు. రీడింగురూము గోడకి చేరవేసిన నా సైకిలు లాంపు ఎవరో దొంగిలించారు నిన్న. ఈ సంగతి రిపోర్టు చెయ్యాలని నే ననుకుంటూ వుండగా కబురు వచ్చింది నాకు అన్నాడు రామారావు.

'షటప్! యూ సిల్లీ బాయ్! నువ్వు లెక్చరులోంచి లేవావు. రీడింగురూములోంచి వచ్చావు. నీ లాంపు లైబ్రరీలో దొరికింది. ఇంత ఎవిడెన్సు వుండీ, కూడా తప్పించుకోచూడడం—బుద్ధి వుందేనా ?' అన్నాడు కోపంతో ప్రిన్సిపాలు.

'నేను లైబ్రరీలోని ఎప్పుడూ వెళ్లలేదు. ఇదంతా అయోమయంగా వుంది. నే నే ఖర్మమూ యెరగను. తర్వాత తమ చిత్తం.'

రామారావు గడగడ వణికిపోయాడు. అతని ముఖ్మా బట్టి- అతను ఏమీ యెరగనని ప్రిన్సిపాలు గ్రహించినాడు." నీలాంపుతోకూడా నువ్వు నల్లొచ్చి. అవసరమైతే పిలుస్తాను' అన్నాడాయన.

'భవనానికి పడమటి చివర నున్న పెద్ద స్టెయిర్కేసుసద్ద చెలపతి తన మిత్రులకోసం యెదురుచూస్తున్నాడు. అది ఒక మూల అవడంచేత జనం ఆవేపు రావడం అరుదు.

కొంతసేపట్లో వాళ్లు వచ్చారు. 'ఎలాగైతే నేం వచ్చారే బహద్దర్లు, నన్ను మతాబా కొల్చాలని చూసేరు కదూ!' అందుకున్నాడు చెలపతి.

'ఏమిటి సంగతి? ఈ ధోరణేమిటి?'

'ఏమిటా? మీమొఖం! రాత్రి లైబ్రరీ వేపన్నా పోకుండా, ఏదో జలిగించినట్లు నాబుకొట్టి—'

'మే మబద్ధం చెప్పలేదు; నిజంగా అన్నీ తారుమారు చేశాం' అన్నాడు అప్పారావు. చెలపతి నమ్మలేదు.

నేను చెప్పేది విను. మున్ముందటికి ఆపని జరిగించేము. లెక్చరు బిగిన్ కాగానే లైబ్రరికి వెళ్లాం. అనుకున్నట్టు చురుగ్గా పని చేశాం. తర్వాత—'

అని గోపి అంటూ ఉండగానే వారి యెదుట ప్రక్క సందులోంచి వచ్చిన ప్రిన్సిపాలూ, కోదండమూ ప్రత్యక్షమయ్యారు. మిత్రు లీ సంగతి మొదట గమనించకట్టిగానే మాట్లాడారు.

'కానియ్యి. తరవాత మీరు సైకిలులాంపునుమాత్రం అక్కడనే వుంచివేసి బయటికి వచ్చారు. ఆ లైటు ఎవరికో చెప్పగలరా?' అన్నాడు ప్రిన్సిపాలు,

ఆ సందులోంచి ఆయనా, లైబ్రేరియనూ ఈ ప్రసంగం విన్నారు.

మిత్రులంతా నిర్ఘాంతపోయారు. గోపీ గజగజ వణుకూ 'అదేవరికో తెలీదు సార్! గోడకి చేరవెట్టిన వక సైకిలునుంచి తీశాం.' అన్నాడు మెల్లి మెల్లిగా.

'పాపం! అది రామారావుదనీ, అలా అలా వుంచేస్తే, యిదంతా అతని నెత్తినే పడుతుందనీ మీరు తెలిసికోలే దనుకుంటాను' అన్నాడు కోదండం.

ప్రిన్సిపాలు మిత్రుల్ని రూక్షంగా చూస్తూ 'మీరు మంచినడత నేర్చుకోంటూన్నందుకు చాలా సంతోషం! దానికి బహుమానంగా మీ యిద్దరికీ ఐదేసి రోజుల అటెండెన్సు బర్తరఫు' అంటూ ఆయన చకచకా వెళ్లిపోయాడు.

కోదండం నిట్కరింపు నవ్వునవ్వి ఆయన వెనకాలే వెళ్లాడు.